క్లుప్తంగా

వేంకటేశ్వరునికి పంచామృతాభిషేకాలు



ప్రత్యేక అలంకరణలో వేంకటేశ్వరుడు

పెదపూడి: సంపర గ్రామంలో ప్రసిద్ధి చెందిన ప్రాచీన వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో చైత్ర మాసం విదియ సందర్భంగా శనివారం పంచామృతాభిషేకం చేశారు. అర్చకుడు ఖండ విల్లి హనుమంతాచార్యులు స్వామి వారికి తులసి, అమ్మవారికి కుంకమ పూజలు చేశారు. ప్రత్యేక పూజలు అనంతరం భక్తులు గోవిం దనామ స్మరణ చేశారు. అధిక సంఖ్యలో వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

వినాయకుని ఆలయ వార్షికోత్సవం

పెదపూడి: సంపరలోని కాలువ వద్ద ఉన్న సిద్ధి వినాయక స్వామి ఆలయ వార్షికోత్సవం శని వారం ఘనంగా జరిగింది. ఆలయంలో ఉదయం ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రధాన అర్చకుడు ఖండవిల్లి హనుమాంతాచా ర్యులు ఆధ్వర్యంలో రుత్వికులు స్వామివారికి పంచామృతాభిషేకం, మారేడు పత్రి పూజలు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. వివిధ భజన భక్తి మండ లిల బృందాలు స్వామి వారికి సంకీర్తనలు ఆలాపించారు.

ఘనంగా దోర్లమ్మ వారి జాతర



కానవరంలో దోర్లమ్మ వారు

రాజానగరం: కానవరం గ్రామ దేవత దోర్లమ్మ తీర్థ మహోత్సవాలు ఆదివారం ఘనంగా జరు గనున్నాయి. శనివారం రాత్రి జాతర అంగరం గ వైభవంగా జరిగింది. అమ్మవారిని దర్శించు కున్న భక్తులు జాతరను తిలకించారు. 12 ఏళ్ల కిందట ఈ ఆలయాన్ని పునర్నిర్మించారు. సం తానం లేని దంపతులు అమ్మవారిని దర్శించు కుని, దోర్లమ్మ సన్నిధిలో ఉన్న బెత్తం, వేప మండలతో దెబ్బలు తింటే సంతానం కలు గుతుందని భక్తుల నమ్మకం. తీర్థానికి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉం డడంతో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. రాత్రి భారీఎత్తున బాణసంచా కాల్పులు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. ఆదివారం మధ్యాహ్నం 3.30 గంటలకు అమ్మవారిని ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు జక్కంపూడి రాజా దర్శించుకోనున్నారు.


వెండి కిరీటం సమర్పణ



ఆలయంలో ధర్మకర్తకు వెండి కిరీటం అందజేస్తున్న భక్తులు

బిక్కవోలు: కొంకుదురులో మంచినీటి చెరువు వద్ద నూతనంగా నిర్మించిన లక్ష్మీ గోదాదేవి సమేత మోక్ష వేంకటేశ్వరస్వామి వారి ఆలయా నికి వెంటి కిరీటాన్ని దాతలు సమర్పించారు. స్థానిక భక్తులు, దాతలు కర్రి వీరవెంకట సత్య నారాయణరెడ్డి(చంటి) మంగయమ్మ దం పతులు సుమారు రూ.21 వేలు విలువ చేసే వెండి కిరీటాన్ని శనివారం ఆలయంలో ధర్మకర్త మల్లిడి వెంకటరెడ్డికి అందజేశారు.

భక్తిశ్రద్ధలతో ఈస్టర్ ర్యాలీ



గోకవరంలో ర్యాలీ చేస్తున్న పాస్టర్లు, క్రైస్తవులు

గోకవరం: మండల పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వ ర్యంలో శనివారం ఈస్టర్ ర్యాలీ నిర్వహిం చారు. కృష్ణుడిపాలెంలోని ఈహెచ్‌హెచ్ చర్చి వద్ద ర్యాలీని ప్రారంభించారు. గోకవరంలోని ప్రధాన రహదారి మీదుగా ర్యాలీ చేశారు. మం డలంలోని 70 మంది పాస్టర్లు, 600 మంది క్రైస్తవులు ర్యాలీలో పాల్గొన్నారు.

టెన్త్ ఇంగ్లిష్ పరీక్షకు ముగ్గురు గైర్హాజరు

రంగంపేట: మండలంలో జరుగుతున్న పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో ముగ్గురు విద్యార్థులు గైర్హా జరైనట్టు ఎంఈఓ కె.శ్రీనివాసరావు తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ మండలంలో మూడు కేంద్రాల్లో మూడో రోజు ఇంగ్లిషు పరీక్షకు రంగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 215 మంది విద్యార్థులకు 214 మంది, వడిశలేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 176 మందికి 175, సింగంపల్లి ఉన్నత పాఠశాలలో 179 మం దికి 178 మంది పరీక్షలకు హాజరయ్యారని, ముగ్గురు గైర్హాజరయ్యారన్నారు.

మల్చింగ్ సాగుతో మేలైన దిగుబడి

- కలుపు, చీడపీడల నుంచి పంటకు రక్షణ
- 50 శాతం రాయితీ అందిస్తున్న ప్రభుత్వం



కోటపాడులో మల్చింగ్ విధానంలో సాగు చేస్తున్న బొప్పాయి పంట

రంగంపేట: మెట్టలో రైతులు నూతన పద్ధతులను అవలంబిస్తున్నారు. తక్కువ నీటితో ఎక్కువ పంట సాగు చేసి అధిక లాభాలను పొందేందుకు మల్చిం గ్ విధానం వైపు దృష్టి సారిస్తున్నారు. అన్ని ప్రతి కూల వాతావరణ పరిస్థితుల్లోనూ పంటలను కాపా డేందుకు వీలుగా మల్చింగ్ సాగు విధానం ఎంతో ఉపయోగపడుతుందని అధికారులు చెబు తున్నారు. నియోజకవర్గంలో 22 ఎకరల్లో సాగవు తోంది. అందులో రాజానగరంలో 8 ఎకరాలు, రం గపేట 12 ఎకరాలు, బిక్కవోలు 2 ఎకరాలు మల్చిం గ్ పద్ధతిలో సాగు చేస్తున్నారు.

మల్చింగ్ విధానం

మొక్కలు చుట్టూ ఉన్న మొత్తం ప్రాంతాన్ని ప్లాస్టిక్ కవర్లతో కప్పి ఉంచడాన్ని మల్చింగ్ విధానం అం టారు. ఈ విధానంలో 25 మైక్రాన్లు, 50 మైక్రాన్లు, 60 మైక్రాన్లు, 75 మైక్రాన్లు, 100 మైక్రాన్లు మందం కలిగి ప్లాస్టిక్ సీట్లను మొక్కల బోదెల పై కప్పి ఉం చుతారు.

- పండ్ల తోటలకు 75 నుంచి 100 మైక్రాన్లు, పువ్వులు ఇతర స్వల్పకాలిక పంటలకు 25 నుంచి 50 మైక్రాన్ల మందం కలిగిన సీట్లను వాడతారు.
- పొలంలో ప్రతి మల్చింగ్ కవర్‌కు నాలుగు అడుగుల దూరం ఉండేలా చూసుకోవాలి.
- డ్రిప్ ద్వారా మొక్కకు నీరు అందేలా కవరకు చిన్న రంధ్రం ఏర్పాటు చేయాలి. విత్తనానికి విత్తనా నికి మధ్య 60 సెంటీమీటర్ల దూరం ఉండేలా విత్తు కోవాలి.
- ఒక్కసారి మల్చింగ్ కవరు ఏర్పాటు చేసుకుంటే మూడు సార్లు అదే ప్రదేశంలో విత్తనాలు విత్తుకో వచ్చని అధికారులు చెబుతున్నారు.
- సంప్రదాయ పద్ధతితో పోల్చుకుంటే మల్చింగ్ షీట్ పరిచిన పొలంలో ఎరువులను మొక్కలు పూర్తిగా వినియోగించుకుంటాయి.
- రాష్ట్ర ప్రభుత్వం మల్చింగ్ సాగు పద్ధతికి 50 శాతం సబ్సిడీ అందిస్తోంది.
- మల్చింగ్ సాగులో కలుపు నివారణ మందులు చల్లడం, కలుపు తీయడం వంటి పనులు ఉండవు. దీంతో రైతులకు ఖర్చులు కలసి వస్తాయి.
- ఈ విధానంలో సాగు హెక్టారుకు రూ.32 వేల వ్యయం అవుతుండగా ప్రభుత్వం రూ. 16 వేలు సబ్సిడీ ఇస్తుంది. సాధారణ సాగుతో పోలిస్తే ఈ విధానంలో 30 శాతం అధిక దిగుబడి పొంద వచ్చునని అధికారులు చెబుతున్నారు.

కలుపు బెడద ఉండదు

- ఈ విధానంలో కలుపు బెడద ఉండదు. చీడపీడల దరి చేరవని అధికారులు చెబుతున్నారు. నీటి విని యోగం కూడా బాగా తగ్గుతుందని పేర్కొంటు న్నారు.
- పుచ్చ, బొప్పాయి, టమాటా, మిర్చి, జామ, కూరగాయల పంటలను మల్చింగ్ విధానంలో రైతులు పండిస్తున్నారు. అనపర్తి నియోజకవర్గంలో పలు గ్రామాల్లో ఉద్యాన పంటలు విస్తరించి ఉన్నాయి. మల్చింగ్ విధానం విజయవంతంగా ఉండడంతో మెట్టప్రాంతంలో రైతులు ఈ విధానం ద్వారా సాగుచేస్తూ అధిక మేలైన దిగుబడి సాధిస్తు న్నారు. ప్రభుత్వం అందిస్తున్న రాయితీలతో మెట్టప్రాంతంలో మల్చింగ్ విధానంలో సాగు విస్తరణ రాబోయే కాలంలో మరింత పెరిగే అవ కాశం ఉంది.

రైతులకు లాభం



ఇప్పుడిప్పుడే రైతులు మల్చింగ్ విధా నానికి అలవాటు పడ్డారు. ప్రభుత్వం అందిస్తున్న రాయితీలతో రైతుల్లో ఆసక్తి పెరిగింది. అధిక దిగుబడి లాభాలు ఆర్జిస్తున్నారు. మల్చింగ్ విధానంలో ప్లాస్టిక్ షీట్లు వినియోగించే రైతులకు ఉద్యా నవన శాఖ హెక్టారుకు రూ.16 వేలు అందిస్తోం ది. రాబోయే కాలంలో అన్ని రకాల ఉద్యాన పంటల సాగులో మల్చింగ్ విధానం ప్రాధా న్యత పెరుగుతుంది. రైతులకు మరింత అవగా హన కలిపించడానికి ఉద్యానవన శాఖ కృషి చేస్తోంది. మల్చింగ్ సాగుపై మరింత సమా చారం కోసం అధికారులను సంప్రదించాలి.

– కె. దివ్యశ్రీ, ఉద్యాన అధికారి, రంగంపేట మండలం

వేంకటేశ్వరస్వామికి ఎమ్మెల్యే పూజలు



వాల్మీక వేంకటేశ్వరస్వామి వారిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే చంటిబాబు

గోకవరం: గుమ్మళ్లదొడ్డిలో పుట్టలో వెంక న్నగా ప్రసిద్ధి గాంచిన మహాలక్ష్మీ సమేత వాల్మీక వేంకటేశ్వర స్వామిని ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు శనివారం దర్శించుకు న్నారు. ఆలయ ప్రథమ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని గత మూడు రోజులుగా ఆలయంలో ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా ఎమ్మెల్యే చంటిబాబు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద నిర్వహించిన అన్నసమారాధ నలో ఎమ్మెల్యే పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. వైఎస్సార్ సీపీ మండలాధ్య క్షుడు పాటి రాంబాబు, సచివాలయాల మండల కన్వీనర్ దాసరి రమేష్, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి వరసాల ప్రసాద్ తదిత రులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా 'జగనన్నే మా భవిష్యత్తు'

- ప్రభుత్వ పనితీరును ప్రజలకు వివరించిన నాయకులు
- రామేశ్వరంలో పర్యటించిన నియోజకవర్గ పరిశీలకుడు వరుపుల సుబ్బారావు



రామేశ్వరంలో ప్రజలకు ప్రభుత్వ పనితీరు వివరిస్తున్న వరుపుల సుబ్బారావు తదితరులు



గుమ్మళ్లదొడ్డిలో పాల్గొన్న ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు తదితరులు

పెదపూడి: వైఎస్సార్ సీపీ ప్రభుత్వం చేపట్టిన జగ నన్నే మా భవిష్యత్తు–మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని వైఎస్సార్ సీపీ ప్రజా ప్రతినిధులు, సచివాలయాల కన్వీనర్లు, గృహసారథులు, పార్టీ శ్రేణులు ఉత్సాహంగా నిర్వహించారు. అనపర్తి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ పరిశీలకుడు, మాజీ ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు పాల్గొని ప్రభుత్వ పనితీరును ప్రజలకు వివరించారు. రామేశ్వరంలో రెండో రోజు జరుగుతున్న జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని ఆయన శనివారం పరిశీలించారు. ఆయనకు గ్రామ సర్పంచి కొటికలపూడి చినబాబు ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వరుపుల సుబ్బారావు మాట్లాడుతూ ఏ ఇంటికి వెళ్లినా ఆత్మీయ పలకరింపులు, ప్రభుత్వ పనితీరుపై ఎవరిని అడిగినా హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయన్నారు. మళ్లీ జగనన్నే సీఎం కావా లన్నది తమ ఆకాంక్షగా ప్రజలు చెబుతున్నార న్నారు. అలాగే ఇంటి తలుపు, మొబైల్ ఫోన్‌కు వైఎస్ జగన్ ఫోటోతో కూడిన స్టిక్కర్లను అతికించు కోడానికి అక్క చెల్లెమ్మలు, అన్నదమ్ములు పోటీ పడుతున్నారన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ గ్రామ కన్వీనర్ గాజుల మణికంత, ఉప సర్పంచి కొటికలపూడి వరలక్ష్మి, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యుడు కర్రి శ్రీవెంకటరెడ్డి, పార్టీ నేతలు కె.గోపి, దుళ్ల వీరబాబు, వానపల్లి శివలింగ, గొల్లపల్లి దుర్గ బాబు తదితరులు పాల్గొన్నారు.

గోకవరం: బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి సీఎం జగన్‌తోనే సాధ్యమని ఎమ్మెల్యే జ్యోతుల చం టిబాబు అన్నారు. గుమ్మళ్లదొడ్డిలో ఆయన జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక ఎస్సీ కాలనీలో ఇంటింటికీ వెళ్లి ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ప్రభుత్వ పనితీరు గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వానికి మద్దతు తెలిపిన వారి ఇంటి గోడలకు వారి అనుమతితో సీఎం వైఎస్ జగన్ ఫొటోతో కూడిన స్టిక్కర్లను అతికించారు. పార్టీ మండలాధ్య క్షుడు పాటి రాంబాబు, సచివాలయాల మండల కన్వీనర్ దాసరి రమేష్, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి వరసాల ప్రసాద్, నాయకులు కర్రి సూరారెడ్డి, మోహన్, వైస్ ఎంపీపీ మైనర్‌బాబు పాల్గొన్నారు.

రంగంపేట: గ్రామాల్లో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం శనివారం జోరుగా సాగింది. ఈలకొ లను గ్రామంలో జెడ్పీకో–ఆప్షన్ సభ్యుడు లంక చం ద్రన్న, మర్రిపూడి గ్రామంలో వైఎస్సార్ సీపీ రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి రిమ్మలపూడి వెంకటేశ్వర రావు, సర్పంచ్ వేము మాధవి ఆధ్వర్యంలో జగ నన్నే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామల్లోని ఇంటింటికీ వెళ్లి ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ నల్లా శ్రీనివాసరావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మేడిశెట్టి రవిశంకర్, వైఎస్ ఎంపీపీ రాయుడు రాంబాబు, గ్రామ పార్టీ కన్వీనర్ వేము చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

బిక్కవోలు: పేదలను ఆర్థికంగా బలోపేతం చేయ డమే ప్రభుత్వ లక్ష్యమని పందలపాక సొసైటీ చైర్మన్ సత్తి హరిప్రసాద్‌రెడ్డి అన్నారు. పందలపా కలో శనివారం జరిగిన జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. గ్రామ వలం టీర్లు, గృహసారథులు, సచివాలయాల కన్వీనర్లతో కలిసి ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాలు వివరిం చి, వారి అనుమతితో వారి ఇంటికి, మొబైల్ ఫోన్లకు జగనన్న మానమ్మకం స్టిక్కర్లు అంటిం చారు. శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి ఆలయ కమిటీ చైర్మన్ గండి వాసు, కొంకుదురు పీహెచ్‌సీ కమిటీ సభ్యులు యాసాలపు శ్రీనివాసు, నాయకుడు రెడ్డి సత్తిరాజు పాల్గొన్నారు. అన్ని గ్రామాల్లో ఈ కార్యక్రమాలు ఉత్సాహంగా జరు గుతున్నాయి.

ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు

- ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి
- శహపురంలో గడప గడపకూ మన ప్రభుత్వం



శహపురంలో ప్రభుత్వం నుంచి పొందిన లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే సూర్యనారాయణరెడ్డి

పెదపూడి: పేదలపై ఆర్థిక భారం పడకూడదని, ప్రభుత్వ ఎన్నో పథకాలు అమలు చేసి, వారికి లబ్ధి చేకూర్చిందని ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్య నారాయణరెడ్డి అన్నారు. శహపురం గ్రామంలో రెండో రోజు గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం శనివారం ఆయన నిర్వహించారు. ఎమ్మెల్యే గ్రామంలో ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించి, వారు పొందు తున్న లబ్ధిని తెలిపారు. అనంతరం గ్రామస్తుల సమస్యలను తెలుసుకొని వెంటనే పరిష్కరిం చాలని అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే సూర్యనారాయణరెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో మానిఫెస్టోలో ప్రకటించిన హామీ లన్ని సుమారు 99శాతం నెరవేర్చిన గొప్ప ముఖ్యమంత్రి జగన్ అని కొనియాడారు. దేశం లో ఎక్కడాలేని విధంగా గ్రామ వలంటీర్, సచి వాలయం వ్యవస్థ ఏర్పాటు చేసి ప్రజల ఇంటి ముంగిటకే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అంద జేస్తున్నారన్నారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా జగన్ సంక్షేమ పాలన సాగిస్తున్నార న్నారు. మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి కావాలని ప్రజలందకూ కోరుకుంటున్నార న్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కేతా తులసి, జెడ్పీటీసీ సభ్యురాలు పేపకాలయ వెంకటలక్ష్మి, ఎంపీటీసీ సభ్యురాలు చందాళ్ల పార్వతీ, సొసైటీ చైర్మన్ గాజంగి వెంకటరమణ, సర్పంచుల సమాఖ్య అధ్యక్షుడు కోసూరి వాసు, స్థానిక పార్టీ నాయకులు చందాళ్ల వెంకటరమణ, బుద్దాల శ్రీను, హితకారిణి సమాజం డైరెక్టర్ వుండ్రు సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

శరవేగంగా రోడ్డు పనులు



మునికూడలిలో రోడ్డు పనులు చేస్తున్న సిబ్బంది

సీతానగరం: రాజమహేంద్రవరం– సీతానగరం ఆర్‌అండ్‌బీ నాలుగు లైన్ల రోడ్డు పనులు వేగంగా జరుగుతున్నాయి. కాతేరు నుంచి సీతానగరం వరకూ నాలుగు లైన్ల రోడ్డు పనులు కొన్ని ప్రాం తాల్లో తారు రోడ్డు, సిమెంట్ రోడ్డు వేశారు. తాజాగా పది రోజుల నుంచి పనుల వేగం పుంజు కొంది. బొబ్బిల్లంక వద్ద ఒకవైపు సిమెంట్ రోడ్డు నాలుగు రోజుల్లో పూర్తవుతుంది. ఇనుగంటివారిపే టలో గ్రావెల్ వేసిన కిలో మీటరు రోడ్డుపై నాలుగు లైన్ల వెట్‌మిక్స్ వేశారు. మునికూడలి వద్ద ఒకవైపు రోడ్డుపై వెట్‌మిక్స్ పూర్తయింది. మరోవైపు రెండు రోజుల్లో వెట్‌మిక్స్ వేస్తారు. దీంతో వాహన రాక పోకలు సజావుగా జరుగుతున్నాయి. ఇక మిగిలిన వెదుళ్లపల్లి, జాలిమూడి, రాజంపేట వద్ద రోడ్డు పనులు త్వరలో చేపట్టే అవకాశం ఉంది. పదిహేను రోజుల్లో వాహన రాకపోకలకు ఇబ్బంది లేకుండా రోడ్డు పనులు పూర్తయ్యే అవకాశం ఉంది.

క్రీస్తు మార్గం అనుసరణీయం



రన్ ఫర్ జీసస్ కార్యక్రమంలో ఎంపీ మార్గాని భరత్‌రామ్

రాజమహేంద్రవరం సిటీ: లోక రక్షకుడు క్రీస్తు చూపిన మార్గం అందరికీ అనుసరణీయమని ఎంపీ మార్గాని భరత్‌రామ్ అన్నారు. శనివారం స్థానిక ప్రభుత్వ కళాశాల నుంచి సుబ్రహ్మణ్యం మైదానం వద్ద హోలీ ట్రినిటీ చర్చి వరకూ రన్ ఫర్ జీసస్ కార్యక్రమం నిర్వహించారు. దీనిని ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీ ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీస్తు బోధనలు లోకానికి రక్ష అన్నారు. కష్టాల్లో ఉన్నప్పుడు శత్రువునైనా ఆదుకోవడంలోనే గొప్ప గుణం, మానవత్వం బయట పడుతుంద న్నారు. దయ, కరుణ, సహనం, తోటివారిపై ప్రేమ ఏసు చూపిన మార్గాలన్నారు. వీటిని ప్రతి ఒక్కరూ ఆచరించడం ద్వారా మానవులంతా ఒక్కటే అనే భావన కలుగుతుందన్నారు. అనం తరం స్వామి థియేటర్ ఎదురుగా నెల్సన్ మెక్లారిన్ లూథరన్ చర్చిలో బరియల్ గ్రౌండ్‌ను పరిశీలించారు. నగర పార్టీ అధ్యక్షుడు అడపా శ్రీహరి, తూర్పుగోదావరి సేనడ్ అధ్యక్షుడు బిషప్ రెవరెండ్ అక్కాబత్తుల శామ్యూల్‌రాజు, లూథరన్ సంఘ కాపరులు, క్రైస్తవ నాయకులు గుడాల జాన్సన్, గోడి మోజెస్, పిట్టా సుమన్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా లక్ష కుంకుమార్చన

ఆల్కాట్‌తోట (రాజమహేంద్రవరం రూరల్): స్థానిక ఇన్నీసుపేటలోని మహాకాళేశ్వరా లయం (మరో ఉజ్జయిని) ప్రథమ వార్షికో త్సవం సందర్భంగా శనివారం మహాకాళీ అమ్మవారికి లక్ష కుంకుమార్చనను వైభవంగా నిర్వహించారు. ఉదయం గణపతి పూజ, పుణ్యాహవచనం, గోపూజ, రక్షాబంధనం, సాయంత్రం యాగశాలలో నవగ్రహ మండ పం, వాస్తు మండపం, అగ్నిప్రతిష్ఠాపన తది తర పూజలు చేశారు. మధ్యాహ్నం అన్న సమా రాధన జరిగింది. అధిక సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రసా దాలు స్వీకరించారని వ్యవస్థాపక అధ్యక్షుడు పట్టపగలు వెంకటరావు తెలిపారు. ఆదివారం గణపతిపూజ, గోపూజ, 108 మంది దం పతులచే సామూహిక గణపతి హోమం, రుద్ర హోమం, నవగ్రహ హోమం ఉంటాయని ఆలయ అర్చకుడు ఆదిత్య తెలిపారు.

అవకతవకలపై దర్యాప్తు చేయించండి

అనపర్తి: డ్వాక్రా మహిళలకు ప్రభుత్వం అందిస్తున్న పథకాల్లో అనేక అవకతవకలు జరిగినట్టుగా వస్తున్న వార్తల నేపథ్యంలో కలెక్టర్ దర్యాప్తు చేయించాలని అనపర్తి ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి కోరారు. ఈ మేరకు ఆయన తూర్పుగో దావరి జిల్లా కలెక్టర్ మాధవీలతకు లేఖ రాశారు. అనపర్తి మం డలం వెలుగు పథకం ద్వారా డ్వాక్రా మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న వైఎస్సార్ ఆసరా వంటి పథకాల్లో అవకతవకలు జరి గినట్లుగా మీడియాలో వార్తలు వస్తున్నాయన్నారు. అలాగే కొం దరు మహిళలు తమకు ఆసరా పథకం అందలేదని తన దృష్టికి తీసుకు వచ్చారన్నారు. దీనిపై దర్యాప్తు చేపట్టాలని, బాధితులకు న్యాయం చేయడంతో పాటు, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆయన జిల్లా కలెక్టర్ మాధవీలతకు విజ్ఞప్తి చేశారు.

ట్రాఫిక్‌తో రాజానగరం

- రోడ్డెక్కుతున్న వ్యాపారాలతో ఇబ్బంది
- పట్టించుకోని పోలీసు యంత్రాంగం



రాజానగరం గాంధీ బొమ్మ సెంటర్‌లో వాహనాలు తప్పించుకునే మార్గం లేక ఇలా..



రోడ్డుపైనే వాహనాల పార్కింగ్

రాజానగరం: అటో.. ఇటో.. ఎటో.. రహదారిపైకి వస్తే వచ్చే ఇబ్బంది ఇది. అసలే ఇరుకు మార్గం.. ఆపై రోడ్డెక్కుతున్న వ్యాపారాలతో వెళ్లే దారి ఇక్కచిక్కుతోంది.. ట్రాఫిక్ సమస్య నానాటికీ జఠిలం గా మారుతోంది.. నియోజకవర్గ కేంద్రం రాజాన గరంలో పరిస్థితి ఇది. వ్యాపార, విద్యారంగం పరం గా ప్రత్యేకతను చాటుకుంటున్న ఈ గ్రామంలో సరైన రహదారుల వ్యవస్థ లేక ఇబ్బందిగా మారింది. ఇటుగా వెళ్లే ప్రయాణికులకు ట్రాఫిక్ సమస్య పెద్ద సవాలు విసురుతోంది. అయినా పోలీసు యంత్రాం గం పట్టించుకుంటున్న దాఖలాలు కనిపించడం లేదని ప్రజలు అంటున్నారు. రాజానగరంలో ప్రధాన రోడ్డుకు ఇరువైపులా మేజర్ సీసీ డ్రైన్లు ఉన్నాయి. గతంలో ఇక్కడ ఎస్సైగా పనిచేసిన ఎస్.భాస్కరరావు వ్యాపారాలు జోరుగా జరిగే స్థానిక బస్టాండ్ నుంచి గాంధీబొమ్మ సెంటర్, అన్నదాన సత్రం, కోదండ రామాలయం వరకూ ఆ సీసీ డ్రైన్లను లక్ష్మణరేఖ నిర్ణ యించి, వాటిని దాటి వ్యాపారులు రోడ్డుపైకి రాకూడదంటూ హుకుం జారీ చేశారు. పంచాయతీ అధికారుల ద్వారా ట్రాఫిక్ సమస్య రాకుండా చర్యలు తీసుకున్నారు. ఆ తరువాత అనేక సంద ర్భాల్లో వ్యాపారులు ముందుకు వచ్చినా గాని, పం చాయతీ సిబ్బంది అవసరమైన చర్యలు తీసుకుంటూ వచ్చేవారు. కొన్నేళ్లుగా ఆ లక్ష్మణరేఖను దాటి వ్యాపారులు రోడ్డుపైకి వచ్చి కార్యకలాపాలు సాగి స్తున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. దీనివల్ల ట్రాఫిక్ సమస్య అంతకంతకూ జఠిలమవుతోంది.

ఎక్కడెక్కడ అంటే..

ముఖ్యంగా గాంధీబొమ్మ సెంటర్ నుంచి అటు అన్న దాన సత్రం, ఇటు బస్టాండ్ సెంటర్ వరకూ దుకా ణాల ముందు వాహనాలు నిలిపే జాగా ఉండడం లేదు. ఆయా దుకాణాలకు వచ్చే వినియోగదారులు తమ వాహనాలను రోడ్డుపైనే పార్కింగ్ చేస్తున్నారు. కొంతమంది వ్యాపారులు తమ వ్యాపారాలను షెడ్లు వేసి మరీ రోడ్డుపైకి విస్తరించడంతో వెళ్లే దారి కుచిం చుకుపోయింది. ఇదే ప్రధానంగా ట్రాఫిక్ సమస్యకు కారణమవుతోంది. ఈ సమస్య గాంధీబొమ్మ సెంట ర్‌లో తీవ్రంగా ఉంది. ఎదురుగా వచ్చిన ఒక బస్సును మరో బస్సు తప్పించేందుకు కూడా అవస రమైన జాగా లేదంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. ఇది నిత్యం ఎదురయ్యే సమస్యే అయినా అక్కడ ట్రాఫిక్ నియంత్రణకు ఒక్క పోలీసు కూడా కనిపిం చరు. సుమారు 50 మంది సిబ్బంది ఉన్న రాజాన గరం పోలీస్ స్టేషన్ నుంచి గతంలో బస్టాండు సెం టర్, గాంధీ బొమ్మ సెంటర్, వైఎస్సార్ జంక్షన్, హైస్కూల్ జంక్షన్‌లలో పోలీసులు ట్రాఫిక్ సమస్య రాకుండా విధులు నిర్వహించేవారు. ప్రస్తుతం ఏ సెంటర్‌లోనూ పోలీసులు కనిపించడం లేదు. అప్పు డప్పుడు వాహనదారులకు ఫైన్లు వేయడానికి తప్ప, ట్రాఫిక్ సమస్య నివారణకు చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీనిపై సం బంధిత ఉన్నతాధికారులు దృష్టి పెట్టాలని ప్రజలు కోరుతున్నారు.


కూడలిలో నో పోలీస్..



రాజానగరంలో ట్రాఫిక్ సమస్య సర్వసాధా రణంగా మారింది. దీని నివారణకు అధికారులు తీసుకుంటున్న చర్యలు శూన్యం. నియోజకవర్గ కేం ద్రం అని పేరే తప్ప ఇక్కడ ఏ కూడలిలోనూ ఒక్క పోలీసు కూడా కనిపించరు. వాహనదారు లకు ఫైన్లు వేయడంలో చూపే శ్రద్ధ ప్రయాణి కులకు ట్రాఫిక్ ఇబ్బందులు ఏర్పడకుండా చూపాలన్నారు.

– మోది సత్తిబాబు, బీజేపీ నాయకుడు, రాజానగరం

సమస్యను పరిష్కరిస్తాం..



రాజానగరాన్ని వేధిస్తున్న ట్రాఫిక్ సమస్యను పరిష్క రించడానికి త్వరలోనే అవ సరమైన చర్యలు తీసుకుం టాం. ప్రస్తుతం 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో సిబ్బంది అంతా ఆ విధుల్లో ఉన్నారు. మరికొద్ది రోజుల్లో పరిస్థితిని చక్కదిద్దుతాం.

– కాశీవిశ్వనాథ్, సీఐ, రాజానగరం